# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 52 | ఆదివారం 08 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-


## నేటి మాట

రోజుకు ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడుకోండి
లేకపోతే ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే
అవకాశాన్ని కోల్పోతారు. మీతో మీరు
మాట్లాడుకుంటేనే కదా మీరెంటో మీకు తెలిసేది



-స్వామి వివేకానంద

## ముంబై మేయర్ పీఠం పై వీడిన సస్పెన్షన్
## బీజేపీ, శివసేన అభ్యర్థులు ఖరారు!




న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుండి మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఈ ఉత్కంఠకు తెర దించుతూ, బీజేపీ, శివసేన అభ్యర్థులు మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాల కోసం నామినేషన్ వేశారు. శనివారం బీజేపీ కార్పొరేటర్ల కీలక సమావేశం అనంతరం, మేయర్ అభ్యర్థిగా సీనియర్ నేత రీతూ తావ్డే పేరును ప్రకటించారు. అదేవిధంగా, డిప్యూటీ మేయర్ పదవికి ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నుంచి సంజయ్ శంకర్ ఘాడీ నామినేషన్ దాఖలు చేశారు. సుమారు 40 ఏళ్ల తర్వాత బీజేపీకి చెందిన నాయకురాలు మేయర్ కుర్చీలో కూర్చోబోతుండటం ఇక్కడ విశేషం.

హోరాహోరీగా సాగిన ఎన్నికల ఫలితాలు

ముంబై మహానగర కార్పొరేషన్ ఎన్నికలు 227 స్థానాలకు జనవరి 15న ఎన్నికలు జరగ్గా.. ఓట్ల లెక్కింపు జనవరి 16న జరిగింది. ఈ ఓట్ల లెక్కింపులో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'రిసార్ట్ పాలిటిక్స్' మొదలయ్యాయి. ఈ ఫలితాల్లో బీజేపీ 89 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించగా, దాని మిత్రపక్షం శివసేన (షిండే వర్గం) 29 స్థానాలను దక్కించుకుంది. ఈ కూటమికి మొత్తం 118 స్థానాల మద్దతు ఉండటంతో మేయర్ ఎన్నిక సులభతరమైంది. మరోవైపు, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 65 స్థానాలతో గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, అధికారాన్ని నిలబెట్టుకోవడంలో వెనుకంజలో పడింది. ఈ ఫలితాలతో మూడు దశాబ్దాల తర్వాత ఠాక్రే కుటుంబం బీఎంసీపై పట్టు కోల్పోవడం గమనార్హం.

## మ్యాన్ హోల్ మూతల చోరీపై సీఎం సీరియస్.. ఆర్థిక సంక్షోభమే కారణమా?


2 లో

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రభుత్వం డ్రైనేజీ (మ్యాన్‌హోల్) మూతల దొంగతనాలను అరికట్టేందుకు అత్యంత కఠినమైన చట్టాన్ని తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి మరియం నవాజ్ ఈ కొత్త నిబంధనలను ప్రకటిస్తూ, నిందితులకు భారీ జరిమానాలతో పాటు సుదీర్ఘ కాలం జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఇటీవల లాహోర్‌లోని భాటీ గేట్ సమీపంలో జరిగిన ఒక విషాద ఘటన ఈ చట్టానికి ప్రధాన కారణమైంది. దాతా దర్బార్ వద్ద బహిరంగ డ్రైనేజీలో పడి ఓ మహిళ, ఆమె 10 నెలల పసికందు మృతి చెందారు.

## హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్.. 13 మంది విద్యార్థినులకు అస్వస్థత


2 లో

## అనుమానంతో భార్యను ముక్కలు ముక్కలుగా నరికిన భర్త



2 లో

## కేకే కుమారుడికి బెదిరింపులు.. బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు


2 లో

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 39 ప్రయాణికులు సేఫ్


2 లో

## వందే భారత్ రైళ్లకు బాంబు బెదిరింపు.. హైదరాబాద్ జిహాదీ ముఠా కుట్ర?



2 లో

## ఎస్బీఐ వినియోగదారులకు పిడుగులాంటి వార్త.. ఇక నుంచి ఛార్జీల మోతే!




2 లో

## సోనియా గాంధీ ఓటరు నమోదు వివాదంలో కీలక మలుపు



2 లో

# రేవంత్ 'పంచనగరి' విజన్
## ఉత్తర తెలంగాణకు మెగా సిటీ కారిడార్





- హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయ అభివృద్ధి మోడల్
- వరంగల్-కరీంనగర్-హుజూరాబాద్ సిటీ బెల్ట్
- మెగా కారిడార్‌గా 'పెంటాసిటీ' మాస్టర్ ప్లాన్
- ఓఆర్ఆర్ లు, ఫాస్ట్ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ
- ఐటీ హబ్‌లు, ఇండస్ట్రియల్ క్లస్టర్లు
- బయో వేస్ట్ పవర్ ప్లాంట్లు, గ్రీన్ ఎనర్జీ
- మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి
- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు

**న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)**

తెలంగాణలో అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమై ఉంది. ఇది కాదనలేని సత్యం. తెలంగాణ వ్యాప్తంగా డెవలప్‌మెంట్ జరగాలంటే నగరాలను విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరాలుగా వరంగల్, కరీంనగర్ పట్టణాలు నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి సరికొత్త, వినూత్నమైన విజన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటికే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో హైదరాబాద్ రూపురేఖలను మారుస్తున్న ప్రభుత్వం.. తాజాగా వరంగల్ ట్రై సిటీలు- హుజూర్‌నగర్, కరీంనగర్ నగరాలను కలిపి 'పంచనగరి'గా తీర్చిదిద్దే బృహత్తర సంకల్పం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ చేసిన ప్రకటన ఉత్తర తెలంగాణ భవిష్యత్తును మార్చే ఒక మాస్టర్ ప్లాన్‌లా కనిపిస్తోంది.

మిగతాది 2 లో

## చర్లపల్లి తల్లీపిల్లల సూసైడ్ కేసు.. ఎట్టకేలకు వీడిన మిస్టరీ!


2 లో

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌కు చెందిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయారెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మిస్టరీ వీడినట్లుగా తెలుస్తోంది. డిప్రెషన్ తోనే ఆమె చనిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లుగా పోలీసులు ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చారు. అయితే ఆమె డిప్రెషన్‌కు కారణాలపై కేసులో మరింత సమాచారం సేకరించాల్సి ఉన్నట్లుగా తెలుస్తోంది.

## బొగ్గు గనిలో భారీ పేలుడు.. 25 కు చేరిన మృతుల సంఖ్య


2 లో

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఫిబ్రవరి 5న మేఘాలయలోని ఈస్ట్ జైంతియా హిల్స్ జిల్లాలో జరిగిన బొగ్గు గని ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. థాంగ్స్కు ప్రాంతంలోని ఒక అక్రమ 'ర్యాట్ హోల్' బొగ్గు గని లో డైనమైట్ పేలుడు సంభవించడంతో పదుల సంఖ్యలో కార్మికులు మైన్ లోపల చిక్కుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు.

## దేశ రాజకీయాల్లో సెన్సేషన్... ఫోర్జరీ కేసులో ఎంపీ అరెస్ట్



2 లో

ఈ ఫలితాలతో మూడు దశాబ్దాల తర్వాత ఠాక్రే కుటుంబం బీఎంసీపై పట్టు కోల్పోవడం గమనార్హం. దేశ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీహార్‌లోని పూర్ణియా నియోజకవర్గ స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ ను శనివారం తెల్లవారుజామున పాట్నా పోలీసులు అరెస్ట్ చేశారు. 1995 నాటి ఫోర్జరీ కేసులో ఆయన కోర్టు విచారణకు హాజరుకాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నేపథ్యంలో ఆయన అరెస్ట్ అనివార్యమైంది. రాత్రి సుమారు 50 మంది పోలీసులు పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు పాట్నాలోని మందిరి ప్రాంతంలో ఉన్న ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులకు, మద్దతుదారులకు మధ్య తోపులాట జరిగింది.

నేను కోర్టును గౌరవిస్తా.. పప్పు యాదవ్

అరెస్ట్ సమయంలో పప్పు యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు కుట్ర జరుగుతోందని, సాదాసీదా దుస్తుల్లో వచ్చిన ఓ అధికారి వద్ద ఆయుధం ఉందని ఆయన ఆరోపించారు. తాను కోర్టును గౌరవిస్తానని, ఉదయం 11 గంటలకు తానే స్వయంగా హాజరవుతానని పోలీసులతో వాదించారు. చివరకు అర్ధరాత్రి దాటాక పోలీసులు పప్పు యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## హైదరాబాద్ నాంపల్లిలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం



2 లో

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): హైదరాబాద్ నడిబొడ్డున నాంపల్లిలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రెడ్ హిల్స్‌లోని తెలంగాణలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇవాళ ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం 10 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా దట్టంగా పొగలు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.

ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇద్దరు సిబ్బంది భవనంలో ఉండగా.. వారిలో ఒకరు గాయపడినట్లు తెలిసిందే. వెంటనే క్షతగాత్రుడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మరొకరు సురక్షింతగా బయటపట్టారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను పోలీసులు మళ్లిస్తున్నారు. ఈ ప్రయోగశాల నాంపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉంది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్.. 13 మంది విద్యార్థినులకు అస్వస్థత

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఫుడ్ పాయిజన్ అయి 13 మంది విద్యార్థినిలు అస్వస్థకు గురైన ఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో భోజనం చేసిన కొద్దిసేపటికే 13 మంది విద్యార్థినిలు వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్ సిబ్బంది వారిని వెంటనే చికిత్స నిమిత్తం బెల్లంపల్లి పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వసతి గృహంలో సాయంత్రం భోజనంలో పప్పుతో పాటు మిల్ మేకర్ కర్రీ పెట్టినట్లు విద్యార్థులు తెలిపారు. భోజనం చేసిన గంట తర్వాత వాంతులు, విరేచనాలు చేసుకున్నట్లు తెలిపారు.

మిల్ మేకర్ కర్రీలో కొన్ని పురుగులు కనిపించినట్లు విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడప్పుడు భోజనం బాగానే ఉన్నప్పటికీ పురుగులు రావడం జరిగిందన్నారు. హాస్టల్ లో ఇప్పటికి భోజనంలో పురుగులు కనిపించడం మూడోసారి అని విద్యార్థినిలు భయం గుప్పిట్లో విషయాన్ని చెప్పుకొస్తున్నారు. విద్యార్థినిలు అస్వస్థకు గురైన విషయం బయటికి తెలియడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ ఘటనపై శనివారం ఉదయం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం. వినోద్, సబ్ కలెక్టర్ మనోజ్ హాస్టల్ లో పరిస్థితి పై సమీక్షించారు. విద్యార్థినిల పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలియజేశారు. ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విచారణ జరిపిస్తామని అన్నారు. వసతి గృహం వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అనుమానంతో భార్యను ముక్కలు ముక్కలుగా నరికిన భర్త

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జగిత్యాల జిల్లాలోని లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున దారుణమైన హత్య జరిగింది. భార్య పై అనుమానంతో కట్టుకున్న భర్తే ఆమె పాలిట కాలయముడయ్యాడు. మల్లయ్య కిరాతకుడిగా మారాడు. అత్యంత పాశవికంగా ఆమె గొంతు కోసి, గొడ్డలితో నరికి చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. పోలీసుల స్థానికుల కథనం మేరకు.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆధార వేణి మల్లయ్య- సత్తవ్వ దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ అక్కడే ఉన్నాడు. కూతురు ఇంటి వద్దే ఉంటుంది. మరోసారి భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అదును చూసి హత్య చేసినట్లు స్థానికులు తెలిపారు. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న భర్త, శనివారం తెల్లవారుజామున ఆమె నిద్రలో ఉండగా ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. కోపంతో ఊగిపోతూ గొడ్డలితో ఆమెపై పలుమార్లు దాడి చేశాడు. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యకు సంబంధించి పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 39 ప్రయాణికులు సేఫ్

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ఇవాళ తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. 39 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు మంటల్లో పూర్తిగా కాలిబూడిదైంది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులందరూ ప్రాణాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.


అయితే, హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కంచికచర్ల మండల పరిధిలోని కేసర టోల్‌గేట్ సమీపంలోకి చేరుకుంది. ఈ క్రమంలోనే బస్సు వెనుక భాగంలోని ఇంజిన్ నుంచి ఒక్కసారిగా పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి, ప్రయాణికులను తక్షణమే కిందకు దిగిపోవాలని కేకలు వేశారు. దీంతో ప్రయాణికులందరూ దిగిన కొద్ది నిమిషాల్లోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించి పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు స్పాట్ చేరకున్నారు. ఫైర్ ఇంజన్ల సాయంతో మొదట మంటలను అదుపు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# వందే భారత్ రైళ్లకు బాంబు బెదిరింపు.. హైదరాబాద్ జిహాదీ ముఠా కుట్ర?

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దేశంలో అత్యంత వేగంగా దూసుకెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను లక్ష్యంగా చేసుకుని భారీ విచ్ఛిన్నకర చర్యలకు కుట్ర జరుగుతోందన్న వార్త ఇప్పుడు రైల్వే వర్గాల్లో కలకలం రేపుతోంది. వందే భారత్ రైళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి దక్షిణ మధ్య రైల్వే అధికారులకు బెదిరింపు లేఖ అందడంతో భద్రతా దళాలు హై అలర్ట్ ప్రకటించాయి. అయితే, ఈ నెల 3న పోస్టు ద్వారా రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఒక లేఖ అందింది. ఆ లేఖలో హైదరాబాద్‌లో మకాం వేసిన నలుగురు సభ్యుల జిహాదీ బృందం వందే భారత్ రైళ్లను టార్గెట్‌గా చేసుకుని బాంబులు అమర్చి, సుమారు 250 మందిని హతమార్చడమే వారి ప్రధాన లక్ష్యమని ఆ ఆగంతకుడు హెచ్చరించాడు.

లేఖ అందిన వెంటనే అప్రమత్తమైన రైల్వే రక్షణ దళం, ప్రభుత్వ రైల్వే పోలీస్, ఇంటెలిజెన్స్ విభాగాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ వంటి కీలక స్టేషన్లలో వందే భారత్ రైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు రైల్వే ట్రాక్‌లను, కోచ్‌లను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ, అనుమానితుల కదలికలపై నిఘా పెంచారు.

# ఎస్బీఐ వినియోగదారులకు పిడుగులాంటి వార్త.. ఇక నుంచి ఛార్జీల మోతే!




న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దేశీయ బ్యాకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు షాకిచ్చింది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా అందుబాటులో ఉన్న ఐఎంపీఎస్ నగదు బదిలీ సేవలపై సర్వీస్ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధనలు 2026, ఫిబ్రవరి 15 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, సాధారణంగా అత్యవసర నగదు బదిలీల కోసం వినియోగించే ఐఎంపీఎస్ సేవలపై బ్యాంక్ పరిమితులను విధించింది. దీని ప్రకారం.. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు యోనో యాప్ ద్వారా చేసే లావాదేవీలకు ఈ ఛార్జీలు వర్తిస్తాయి. బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రూ. 25,000 వరకు ఎటువంటి ఛార్జీలు ఉండవు. రూ.25,001 నుంచి రూ.1,00,000 వరకు రూ.2 ప్లస్ జీఎస్టీ, రూ.1,00,001 నుంచి రూ. 2,00,000 వరకు రూ.6 ప్లస్ జీఎస్టీ, రూ.2,00,001 నుంచి రూ.5,00,000 వరకు రూ.10 ప్లస్ జీఎస్టీ చార్జ చయనున్నారు.

కాగా, రూ.25 వేల లోపు చేసే లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించకపోవడం సామాన్య వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశం. నేరుగా బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లి చేసే IMPS ఛార్జీలలో ఎటువంటి మార్పు లేదు. అవి పాత పద్ధతిలోనే రూ.2 నుంచి రూ.20 వరకు కొనసాగుతాయి. అదేవిధంగా డిఫెన్స్, కేంద్ర ప్రభుత్వం, రైల్వే, పోలీసు సిబ్బందికి చెందిన శాలరీ అకౌంట్లకు, అలాగే కొన్ని ప్రత్యేక సేవింగ్స్ ఖాతాలకు మాత్రం ఈ ఛార్జీల నుంచి మినహాయింపు ఉంటుంది. డిజిటల్ పద్ధతిలో చేసే NEFT, RTGS లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని బ్యాంక్ స్పష్టం చేసింది.

# రేవంత్ 'పంచనగరి' విజన్.. ఉత్తర తెలంగాణకు మెగా సిటీ కారిడార్

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలుగా ఉండగా.. సైబరాబాద్‌తో కలిపి అది ట్రై సిటీగా మారింది. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ పూర్తయితే అది క్వాడ్ సిటీ అవుతుంది. అయితే, ఉత్తర తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వరంగల్, హన్మకొండ, కాజీపేట (త్రినగరి) ప్రాంతాలను కరీంనగర్, హుజూరాబాద్‌లతో అనుసంధానిస్తూ ఒకే 'సిటీ బెల్ట్'గా మార్చాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి కలలుగంటున్న 'పంచనగరి'.

అభివృద్ధే ధ్యేయంగా...

హైదరాబాద్ నగరంపై విపరీతమైన ఒత్తిడిని తగ్గించి, ఉపాధిని వికేంద్రీకరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ కారిడార్‌లో వరంగల్, కరీంనగర్ నగరాల వెలుపల రింగ్ రోడ్లను (ఓఆర్ఆర్) నిర్మించి, వాటిని అనుసంధానించడం ద్వారా రవాణా వేగవంతం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు నగరాల మధ్య భారీ ఇంటిగ్రేటెడ్ డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేసి, బయో వేస్ట్ పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం, ఐటీ సెక్టార్ హబ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర ఉపాధి మార్గాలకు ఈ ప్రాంతాన్ని కేంద్రంగా మార్చటం లక్ష్యంగా పెట్టుకున్నారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం పూర్తి చేయడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు ఈ ప్రాజెక్టులో కీలకంగా మారనున్నాయి.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రేవంత్ రెడ్డి మూడు మండలాలుగా విభజించారు. CURE: హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఉండే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, PURE: ఓఆర్ఆర్, ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య ఉన్న తయారీ రంగం. RARE: రీజినల్ రింగు రోడ్డుకు ఆవల ఉండే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రాంతం. ఈ విభజనలో వరంగల్–కరీంనగర్ కారిడార్ తెలంగాణకు మరో హైదరాబాద్‌లా నిలవనుంది. తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే కాకుండా.. టైర్–2 నగరాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్ ఇప్పటికే విద్యా కేంద్రంగా ఉంది. దానికి కరీంనగర్ పారిశ్రామిక శక్తి తోడైతే ఉత్తర తెలంగాణ ఒక శక్తివంతమైన గ్రోత్ ఇంజిన్‌గా మారనుంది. స్థానిక యువతకు ఉపాధి లభించడమే కాకుండా, రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు కొత్త పుంతలు తొక్కే ఛాన్స్ ఉంది.

# హైదరాబాద్ నాంపల్లిలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

కాగా, పది రోజుల క్రితం నాంపల్లి బచాస్ ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మట్నత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఫర్నీచర్ దుకాణంలోని సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. అయితే అప్పటికే సెల్లార్‌లో వాచ్‌మెన్ ఇద్దరు పిల్లలు, మరో మహిళ ఉండిపోయారు. వారు బయటకు వచ్చేందుకు దారి లేకపోవటంతో వారిని రక్షించేందుకు అక్కడే పని చేసే మరో ఇద్దరు యువకులు వెళ్లారు. ఆ ముగ్గుర్ని రక్షించే క్రమంలో దట్టమైన పొగ కమ్ముకొని వారికి దారి కనిపించలేదు. అక్కడ ఫర్నీచర్ తయారీకి వాడే ఫోమ్, ఇతర సామాగ్రి ఉండటంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఎటూ వెళ్లలేని పరిస్థితుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 18 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత వారి మృతదేహాలను బయటకు తీసుకొచ్చారు.

ఈ ఘటన తర్వాత హైడ్రా నగరంలో స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది సెల్లార్లు ఆక్రమస్తే బిల్డింగులు సీజ్ చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు పలు దుకాణాలు సీజ్ చేసింది కూడా. అయితే కొందరు వ్యాపారులు లాభాపేక్ష కోసం సెల్లార్లను కూడా వదలకుండా కమర్షియల్ పర్పస్ కోసం వాడుకుంటున్నట్లు తెలిసింది. దీంతోనే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణాలు కోల్పోతున్నారు.

## చర్లపల్లి తల్లీపిల్లల సూసైడ్ కేసు.. ఎట్టకేలకు వీడిన మిస్టరీ!



న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌కు చెందిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయారెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మిస్టరీ వీడినట్లుగా తెలుస్తోంది. డిప్రెషన్ తోనే ఆమె చనిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లుగా పోలీసులు ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చారు. అయితే ఆమె డిప్రెషన్‌కు కారణాలపై కేసులో మరింత సమాచారం సేకరించాల్సి ఉన్నట్లుగా తెలుస్తోంది. మొదటి నుంచి తల్లి మాటలను తూచా తప్పకుండా పాటించేలా పిల్లలు ఉండటంతో, ఆ కంట్రోల్‌తోనే వాళ్లను కూడా ఆమె తన వెంట తీసుకెళ్లినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. తల్లి ఏం చెబితే అది చేసేందుకు సిద్ధమై విజయారెడ్డితో కలిసి పిల్లలు కూడా జనవరి 30న రాత్రి హైదరాబాద్–ఘట్‌కేసర్ మార్గంలో చర్లపల్లి వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

ఇక విజయారెడ్డి రెండో ఫోన్ వాడారనే ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని పోలీసులు వెల్లడించారు. అదేవిధంగా చనిపోవడానికి వారం రోజుల ముందు కాల్‌డేటాపై కూడా సమగ్రంగా విచారణ చేపట్టామని తెలిపారు. కేసులో ఆమె పనిచేసే ఆఫీసులో 16 మందితో పాటు, బంధువులను విచారించగా ఎలాంటి అనుమానాస్పద లీడ్ దొరకలేదని పోలీసులు స్పష్టం చేశారు.

# మ్యాన్ హోల్ మూతల చోరీపై సీఎం సీరియస్.. ఆర్థిక సంక్షోభమే కారణమా?

సర్గోధాలో కూడా ఒక చిన్నారి మ్యాన్‌హోల్‌లో పడి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. ఈ ఘటనలపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తమవడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. గటర్ మూతలను దొంగిలించినా, కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన శిక్షలు తప్పవని సీఎం మరియం నవాజ్ తీవ్ర హెచ్చరికలు చేశారు.

ముఖ్యమంత్రి మరియం నవాజ్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. మ్యాన్‌హోల్ మూతలను దొంగిలించినా, అమ్మినా లేదా కొనుగోలు చేసినా 1 సంవత్సరం నుండి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. తెరిచి ఉన్న మ్యాన్‌హోల్ వల్ల ఎవరైనా ప్రాణాలు కోల్పోతే, దానికి కారణమైన వారికి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల (పాకిస్థాన్ రూపాయలు) భారీ జరిమానా విధిస్తారు. కేవలం దొంగలపైనే కాకుండా, ఆ ఇనుమును కొనుగోలు చేసే స్క్రాప్ డీలర్లు, ఫ్యాక్టరీలపై కూడా నిఘా పెంచారు. కొన్ని సందర్భాల్లో సంస్థలకు రూ. 10 కోట్ల వరకు జరిమానా విధించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

అసలు దొంగతనాలు ఎందుకు?: మ్యాన్ హోల్ మూతల దొంగతనాలకు అసలు కారణం అక్కడ నెలకొన్న ఆర్థిక సంక్షోభమని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కానీ అది నిజం కాదని పాక్ మీడియా చెబుతోంది. పాకిస్థాన్ మార్కెట్‌లో ఒక కొత్త మ్యాన్‌హోల్ మూత ధర రూ. 8,000 నుండి రూ. 12,000 వరకు ఉంటుంది. దీనికి ఉండే సుమారు 30 కిలోల బరువైన ఇనుప రింగ్ కోసం దొంగలు వీటిని ఎత్తుకెళ్తున్నారు. పాత ఇనుము మార్కెట్‌లో ఇది తక్షణ నగదును ఇస్తుండటంతో, ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా మారింది. "మేము ఉదయం మూతలు వేసి వెళ్తుంటే.. సాయంత్రానికల్లా అవి మాయమవుతున్నాయి" అని సీఎం మరియం నవాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. 2025 డిసెంబర్‌లో డాన్ న్యూస్ ప్రచురించిన నివేదిక ప్రకారం, అక్రమ వ్యాపారంలో పాల్గొన్న సంస్థలపై రూ.100 కోట్ల వరకు జరిమానా విధించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయనుంది. ప్రమాదకర ప్రాంతాల్లో నిఘా పెంచనున్నారు. నీటి సరఫరా, మురుగునీటి శాఖలకు గటర్ మూతలు మాయమైతే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

# బొగ్గు గనిలో భారీ పేలుడు.. 25 కు చేరిన మృతుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 25 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రకటించారు. పేలుడు ధాటికి గని లోపలి భాగం కుప్పకూలిపోవడంతో, లోపల పని చేస్తున్న కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. మృతుల్లో ఎక్కువ మంది అస్సాం, నేపాల్‌కు చెందిన వలస కూలీలే ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గని లోపల చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. శనివారం నాటికి గని నుండి 25 మృతదేహాలను వెలికి తీసినట్లు రెస్క్యూ టీమ్ వెల్లడించింది. ఇంకా ఎవరైనా లోపల చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు కొనసాగుతోంది. గాయపడిన మరికొందరు కార్మికులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గని లోపల గాలి వెలుతురు సరిగ్గా లేకపోవడం, కుప్పకూలిన శిథిలాల వల్ల సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది.

ఈ ఘటనపై మేఘాలయ ప్రభుత్వం సీరియస్ అయింది. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిషేధించిన ప్పటికీ, అక్రమంగా గనిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై పోలీసులు ఇద్దరు యజమానులను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ విషాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అక్రమ మైనింగ్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా అధికారులను ఆదేశించారు.

# దేశ రాజకీయాల్లో సెన్సేషన్... ఫోర్జరీ కేసులో ఎంపీ అరెస్ట్

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దేశ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీహార్‌లోని పూర్ణియా నియోజకవర్గ స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ ను శనివారం తెల్లవారుజామున పాట్నా పోలీసులు అరెస్ట్ చేశారు. 1995 నాటి ఫోర్జరీ కేసులో ఆయన కోర్టు విచారణకు హాజరుకాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నేపథ్యంలో ఆయన అరెస్ట్ అనివార్యమైంది. రాత్రి సుమారు 50 మంది పోలీసులు పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు పాట్నాలోని మండిరి ప్రాంతంలో ఉన్న ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులకు, మద్దతుదారులకు మధ్య తోపులాట జరిగింది.

నేను కోర్టును గౌరవిస్తా.. పప్పు యాదవ్

అరెస్ట్ సమయంలో పప్పు యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు కుట్ర జరుగుతోందని, సాదాసీదా దుస్తుల్లో వచ్చిన ఓ అధికారి వద్ద ఆయుధం ఉందని ఆయన ఆరోపించారు. తాను కోర్టును గౌరవిస్తానని, ఉదయం 11 గంటలకు తానే స్వయంగా హాజరవుతానని పోలీసులతో వాదించారు. చివరకు అర్ధరాత్రి దాటాక పోలీసులు పప్పు యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం ఐజీఐఎంఎస్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత గర్దానీబాగ్ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.

కేసు నేపథ్యం ఇలా..

1995లో పాట్నాలోని గర్దానీబాగ్ పోలీస్ స్టేషన్‌లో వినోద్ బిహారీ లాల్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పప్పు యాదవ్‌పై కేసు నమోదైంది. ఎంపీ కార్యాలయం కోసం వినోద్ బిహారీ లాల్ వద్ద ఆస్తిని అద్దెకు తీసుకునే క్రమంలో పప్పు యాదవ్ మోసపూరితంగా ఫోర్జరీకి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో చాలా కాలంగా ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో ఎంపీ–ఎమ్మెల్యే కోర్టు ఇటీవలే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయితే, పప్పు యాదవ్‌పై రాజకీయంగా కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆయన మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పాట్నా హాస్టళ్లలో జరుగుతున్న వ్యభిచార ముఠాల గురించి, అలాగే ఒక నీట్ అభ్యర్థి మరణం గురించి ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకే తనపై ఈ చర్య తీసుకున్నారని వారు మండిపడుతున్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగించుకుని ఢిల్లీ నుంచి రాగానే తనను అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని పప్పు యాదవ్ ఆరోపించారు.

## కేకే కుమారుడికి బెదిరింపులు.. బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కుమారుడు వెంకట్‌కు బెదిరింపులు రావడం ప్రస్తుతం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్‌లోని 1,100 గజాల స్థలానికి సంబంధించిన వ్యవహారంలో హైకోర్టులో గడీల రఘువీర్ రెడ్డి, అన్వేష్ రెడ్డి కలిసి పిల్ వేసి వెంకట్‌ను తీవ్రంగా బెదిరింపులకు గురిచేసినట్లుగా తెలుస్తోంది. ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలన్నా లేదా పనులు సజావుగా సాగాలన్నా తమకు రూ.3 కోట్లు ఇవ్వాలని నిందితులు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడంతో వెంకట్ ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే తనను వేధిస్తున్నారని, ప్రాణహాని ఉందని వెంకట్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిందితులు తనను మానసికంగా ఇబ్బంది పెడుతూ, భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సోనియా గాంధీ ఓటరు నమోదు వివాదంలో కీలక మలుపు




న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత పౌరసత్వం రాకుండానే ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకున్నారనే ఆరోపణలతో సోనియా గాంధీ కోర్టు విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇందులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పౌరసత్వం, ఓటరు జాబితాలో పేరు నమోదుకు సంబంధించిన వివాదం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కీలక దశకు చేరుకుంది. వివరాల్లోకి వెళితే.. సోనియా గాంధీకి 1983లో భారత పౌరసత్వం లభించగా, అంతకంటే మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరును న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో అక్రమంగా చేర్చారని వికాస్ త్రిపాఠి అనే అడ్వకేట్ ఫిర్యాదు చేశారు. ఇది ఫోర్జరీ, మోసం, ఎన్నికల చట్టాల ఉల్లంఘన కిందికి వస్తుందని, దీనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. అయితే, గతంలో ఈ పిటిషన్‌ను విచారించిన మెజిస్ట్రేట్ కోర్టు, తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ దీనిని కొట్టివేసింది.

దీంతో అతను మెజిస్ట్రేట్ కోర్టు నిర్ణయం పై అసంతృప్తి చెందడంతో పాటు.. కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశాడు. కాగా ఈ పిటిషన్ ను స్వీకరించిన కోర్టు.. దీనిపై స్పందించాలని కోరుతూ గత ఏడాది డిసెంబర్‌లో సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, సోనియా గాంధీ తరపు న్యాయవాదులు శనివారం కోర్టులో తమ వివరణాత్మక సమాధానాన్ని దాఖలు చేశారు. గత విచారణ సమయంలో సమాధానం ఇవ్వడానికి కొంత సమయం కోరగా, తాజాగా వారు సమర్పించిన అఫిడవిట్‌ను కోర్టు రికార్డుల్లోకి తీసుకుంది. ఈ పరిణామంతో కేసు విచారణలో కీలక పురోగతి లభించినట్లయింది. ఇదిలా ఉంటే ఈ కేసును శనివారం విచారించాల్సి ఉండగా, తదుపరి సమగ్ర విచారణను కోర్టు ఫిబ్రవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఓటర్ల నమోదు ప్రక్రియలో జరిగినట్లుగా చెబుతున్న లోపాలు, పౌరసత్వ నిబంధనల ఉల్లంఘనపై ఆ రోజున కోర్టు సుదీర్ఘంగా వాదనలు విననుంది. పౌరసత్వం రాకముందే ఓటరుగా ఎలా నమోదయ్యారనే అంశంపై పిటిషనర్ తన వాదనలను బలంగా వినిపిస్తుండగా, సోనియా గాంధీ తరపు న్యాయవాదులు ఈ ఆరోపణలను ఎలా తిప్పికొడతారనేది ఇప్పుడు రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# అభివృద్ధి పథంలో మోత్కూర్.. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

### మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో హోరెత్తించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మందుల సామెల్



మోత్కూర్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మోత్కూర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని రాష్ట్ర మంత్రి సీతక్క స్పష్టమైన పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూరులో నిర్వహించిన విస్తృత ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ప్రజల మాటను, ప్రజల అవసరాలను పట్టించుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి సీతక్క అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రైతులు మరియు గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కల్పిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. మాటల రాజకీయాలు కాకుండా, చేతల్లో కనిపించే పాలన కాంగ్రెస్ ప్రత్యేకత అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలు, రైతులు, కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు భరోసా, భద్రత, అభివృద్ధి అన్నీ కలిసివస్తున్నాయని ఆమె అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవేనని, మోత్కూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించగల శక్తి కాంగ్రెస్‌కే ఉందని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మోత్కూర్ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పాల్గొని మాట్లాడుతూ, మోత్కూర్ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మోత్కూర్ మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రతి ఇంటికి న్యాయం జరిగేలా పాలన సాగిస్తోందని మందుల సామెల్ తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా పట్టణానికి శాశ్వత అభివృద్ధి తీసుకురావచ్చని ఆయన ప్రజలను కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 12 వార్డుల మున్సిపాలిటీ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నేతలు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్‌కు మద్దతుగా నినాదాలు చేశారు.

## "మోత్కూర్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం.. జయమ్మకు మద్దతుగా కదిలిన జనం"



మోత్కూర్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం కూరపాటి జయమ్మ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో కౌన్సిలర్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని కాలనీల్లో ప్రజలను నేరుగా కలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్థానికులు త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, గెలుపు అనంతరం 8వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కూరపాటి జయమ్మ హామీ ఇచ్చారు. ప్రచారంలో మాట్లాడుతూ "బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సిపిఎం అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చాను. పదవి కోసం కాదు... ప్రజల సేవ కోసం పోటీ చేస్తున్నాను. 8వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం" అని తెలిపారు. ప్రచారానికి మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలుపుతున్నారు. 8వ వార్డులో అభ్యర్థికి అనుకూల వాతావరణం నెలకొంటున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## మోత్కూర్ 3వ వార్డులో హోరెత్తుతున్న ప్రచారం ఇంటింటికీ సుల్తాన్ స్వామి



మోత్కూర్ , 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సుల్తాన్ స్వామి తన ప్రచారాన్ని ఉధృతం చేశారు. వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ, ప్రతి ఇంటి తలుపు తడుతూ ఓటర్లను కలుస్తున్నారు. అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని కోరుతూ అభ్యర్థి ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే నా గెలుపునకు బాటలు వేస్తాయి. 3వ వార్డు ప్రజల సమస్యలు నాకు తెలుసు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాలు, మరియు మౌలిక సదుపాయాల కల్పనే నా మొదటి ప్రాధాన్యత. వార్డును క్లీన్ అండ్ గ్రీన్ వార్డుగా తీర్చిదిద్దుతాను. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రచారంలో వెల్లువెత్తిన మద్దతు: వార్డులో సుల్తాన్ స్వామికి యువత మరియు మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా పేరుండటం ఆయనకు ప్లస్ పాయింట్‌గా మారింది. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కొండ శోభ



మోత్కూరు, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ 4వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొండ శోభ ఇంటింటి ప్రచారం జోరు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గులాబీ జెండాకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. మోత్కూర్ మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కొండ శోభ కొండగడప కాలనీలో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాలనీ వీధులన్నీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ అభ్యర్థి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం వంటి అంశాలను స్థానికులు అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. గెలుపు అనంతరం వార్డు అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని కొండ శోభ హామీ ఇచ్చారు. ప్రచారంలో మాట్లాడుతూ, "బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మా బలం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 4వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తాను" అని అభ్యర్థి పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారానికి మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాకు తమ మద్దతు తెలిపారు. 4వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## "నా లక్ష్యం అభివృద్ధి.. నా బాట ప్రజాసేవ": ఇంటింటి ప్రచారంలో కస్తూరి జ్యోతి హామీ



మోత్కూరు, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 4వ వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కస్తూరి జ్యోతి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొండగడప కస్తూరి జ్యోతి కాలనీలో వీధివీధినా ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటూ విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలపై తమ ఆవేదనను అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, గెలుపు తర్వాత కాలనీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి జ్యోతి హామీ ఇచ్చారు. ప్రచారంలో మాట్లాడుతూ "పార్టీ కోసం కాదు. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను. 4వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే నా సంకల్పం" అని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి మహిళలు, యువత నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## మరిపెడలో కాంగ్రెస్ జోరుగ ప్రచారం

### మీరు కోరుకుంటున్న అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

### ప్రభుత్వ సహకారం లేకుండా అభివృద్ధి జరగదు

### డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



మరిపెడ, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్  ప్రచారంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభ్యర్థి లను ప్రజలందరూ మద్దతు తెలుపుతూ ఘన విజయం అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత నాది చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మరిపెడ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, బొబ్బ సోమి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మోత్కూరులో హోరెత్తిన గులాబీ దండు.. 12 వార్డుల్లో గెలుపే లక్ష్యం!

### మోత్కూరు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం: మాజీ ఎమ్మెల్యేఅ గాదరి కిషోర్ కుమార్





మోత్కూర్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో పయనించాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కోరారు. శనివారం మోత్కూరులో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

హోరెత్తిన గులాబీ శ్రేణులు: స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగిన ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో పట్టణ వీధులన్నీ గులాబీమయమయ్యాయి. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో గాదరి కిషోర్ కుమార్ ప్రసంగిస్తూ.. మోత్కూరు మున్సిపాలిటీలో జరిగిన ప్రతి అభివృద్ధి పని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని స్పష్టం చేశారు. పట్టణంలో రోడ్ల విస్తరణ, ట్యాంక్ బండ్ నిర్మాణం, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన తమ ప్రభుత్వ కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ?మున్సిపాలిటీలోని 11 మంది బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు, పార్టీ బలపరిచిన ఒక సీపీఎం అభ్యర్థిని కలిపి మొత్తం 12 వార్డుల్లోనూ అత్యధిక మెజార్టీతో గెలిపించి, అభివృద్ధిని కొనసాగించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీపోటీలో ఇనుగుర్తి జట్టు ప్రథమ స్థానం



ఇనుగుర్తి, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీలలో ఇనుగుర్తి మండల కబడ్డీ టీం అత్యున్నత ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఈ కబడ్డీ టీం కోచ్ లు ఇనుగుర్తి, కోమటిపల్లి పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు తాళ్ల ప్రణయ్, మధుకర్ ను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# పిల్లల కష్టాలు చూసి చలించిన పవన్.. గ్రామానికి రోడ్డు మంజూరు!



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పవన్ సర్.. మా ఊరికి రోడ్డు వేయండి అంటూ విద్యార్థులు సామాజిక మాధ్యమాల ద్వారా పంపిన సందేశం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కదిలించింది. బురద రోడ్డులో ప్రతిరోజూ స్కూలుకు వెళ్లేందుకు వారు పడుతున్న ఇబ్బందులు, వారి ఆవేదన చూసి చలించిపోయారు పవన్. వెంటనే అధికారులతో వివరాలు తెప్పించుకుని రోడ్డు మంజూరు చేయించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థులు రోడ్డు లేక స్కూలుకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులను వీడియో రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఈ వీడియో తాజాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన పవన్ కళ్యాణ్, అంచనాలు రూపొందించి తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షల అంచనాలతో శాంక్షన్ ఆర్డర్ జారీ అయ్యింది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి నుంచి నిత్యం స్కూలులకు వెళ్లే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతుల కష్టాలు తీరనున్నాయి.

# బెదిరింపులు కాదు. అభివృద్ధిపై చర్చకు రండి: జగన్‌కు మంత్రి సవిత సవాల్



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వేగవంతమైన అభివృద్ధి దిశగా పాలన సాగుతున్న తరుణంలో వైసీపీ నాయకులు బెదిరింపులు కాదని, అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. బెదిరింపులు, హింసాత్మక వ్యాఖ్యలు చేయడం బదులుగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. కడప టీడీపీ కార్యాలయంలో శనివారం కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డితో పాటు 42 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన

మంత్రి సవిత మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాతే బడుగు, బలహీన వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం దక్కిందన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారన్నారు.. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీలో కష్టపడ్డవారికి గుర్తింపు లభిస్తోందని, యువతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు.

సూపర్ సిక్స్ విజయవంతం

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, "సూపర్ సిక్స్" పథకాలు విజయవంతమయ్యాయని తెలిపారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందన్నారు.

"కడపలో క్లీన్ స్వీప్ మా లక్ష్యం"

రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాన్ని కూడా కూటమి కైవసం చేసుకుంటుందని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో టీడీపీ బలంగా ఉందని, సుమారు నాలుగున్నర లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని తెలిపారు. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కూటమికి అనుకూల వాతావరణాన్ని సూచిస్తున్నాయని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో చర్చే మార్గమని అన్నారు.

టీటీడీ లడ్డూ అంశంపై వ్యాఖ్యలు

తిరుమల లడ్డూ నాణ్యతపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సవిత ప్రస్తావించారు. ఈ అంశంపై వైసీపీ నాయకత్వం స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే, వైవీ సుబ్బారెడ్డి భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

# దేవుడి పేరుతో రాజకీయాలు చేయవద్దు!



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ తాజాగా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వివిధ అంశాలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైనదికాదని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా కమిటీలు, దర్యాప్తుల వ్యవహారంలో స్పష్టత లేకుండా రాజకీయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వానికి నిజంగా ప్రక్షాళన చేయాలనే ఉద్దేశం ఉంటే డిప్యూటీ సీఎం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పాత పార్టీ అధ్యక్షురాలు లేదా చంద్రబాబు కుమారుడితో కమిటీ ఏర్పాటు చేసి ఫైండింగ్స్ ఇవ్వమని చెప్పాలని చురకలనంటించారు. ఏకసభ్య కమిషన్‌లు ఏర్పాటు చేయడం అవసరమా అని ప్రశ్నించారు. శ్యామలరావును ప్రక్షాళన కోసం నియమించారని.. NDDB, NDRI ల్యాబ్ నివేదికలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ తరువాత అదే అంశంపై కోర్టుకు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు.

సీబీఐ సిట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు అధికారులు కూడా ఉన్నారని, అందరూ కలిసి ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆ నివేదిక బయటకు వస్తే జంతు కొవ్వు ఉందా లేదా అన్నది ప్రజలకు స్పష్టమవుతుందని అన్నారు. ఎచేయవద్దని బొత్స సత్యనారాయణ సూచించారు. ప్రతిరోజూ భక్తులు ప్రసాదం తీసుకుంటారని, వారి విశ్వాసాలను దెబ్బతీయకూడదన్నారు. "దేవుడు అన్నీ చూస్తాడు, తప్పు చేస్తే శిక్షిస్తాడు" ఇలాంటి మాటలు ఆపండి అని అన్నారు. చట్టం తన పని తాను చేసుకునేలా అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తాను చెప్పిందే నిజం అన్నట్లుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, గ్రామాల్లో ఉన్న మహిళలను అడిగినా ప్రభుత్వ పనితీరు గురించి చెప్తారని అన్నారు. వైఎస్ జగన్ పర్యటనలకు వస్తే అనేక కేసులు నమోదు చేస్తున్నారని, వాటిని చట్టపరంగా ఎదుర్కొంటామని బొత్స స్పష్టం చేశారు. ఎవరి ముందు తలవంచే పరిస్థితి లేదన్నారు. ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న ఈ రాజకీయ సంస్కృతి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

# జనసేన పార్టీకి రాజీనామా చేయలేదు: బొలిశెట్టి ట్విస్ట్



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జనసేన పార్టీకి తాను రాజీనామా చేయలేదని, పదవి నుంచి మాత్రమే వైదొలిగానని పర్యావరణవేత్త బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. తాను పర్యావరణానికి సంబంధించిన కేసు వేశానని, తన వల్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఇబ్బంది కలగకూడదనే ఆ పార్టీ పదవులకు దూరంగా ఉన్నానని ఆయన స్పష్టంచేశారు. పరిశ్రమల కాలుష్యంతో పర్యావరణం తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర కోస్తా, కాకినాడ ప్రాంతాలపై కాలుష్యం తీవ్రప్రభావం చూపుతోందని చెప్పారు. దీని వల్ల సముద్ర జీవవైవిధ్యం ధ్వంసమవుతోందని తెలిపారు. కాలుష్య నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని బొలిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో స్టైలిష్ దొంగ: పగలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం.. రాత్రిళ్లు చోరీలు..!




ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విశాఖ కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మహేశ్ అలియాస్ సన్నీరాత్రి అయితే దొంగతనాలకు పాల్పడ్డారు. పగలంతా ఎంత సిన్సియర్‌గా ఉద్యోగం చేస్తారో రాత్రి అయితే చాలు ముసుగు దొంగగా మారిపోతారు. చేతిలో ఐరన్ రాడ్డు, నెత్తికి టోపీ, ముఖానికి మాస్కు ధరించి గుట్టు చప్పుడు కాకుండా ఇళ్లలో చోరీలు పాల్పడతారు. ఆ డబ్బులతో విలాసంగా గడుపుతారు. ఇలా రాష్ట్రంలో మహేశ్‌పై 32 చోరీ కేసులున్నాయి. ఓ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో 14 నెలలపాటు శిక్ష కూడా అనుభవించారు. 15 ఏళ్ల వయసులోనే నాలుగు ఉన్నాయి. జువైనల్ హోమ్ నుంచి విడుదల అయిన తర్వాత కూడా చోరీలకు పాల్పడ్డారు. కాకినాడ, సర్పవరం, రామచంద్రాపురం, ఇంద్రాల, పాలెం రాజమండ్రి పోలీస్ స్టేషన్లపై మహేశ్‌పై కేసులున్నాయి. రాష్ట్రంలో దొంతనాలు చేయడం హైదరాబాద్‌లో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. ఎట్టకేలకు మహేశ్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 699 గ్రాముల బంగారం, 3 కేజీలకు పైగానే వెండి, బీఎమ్ డబ్ల్యూ కారు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.

# జగన్ మోహన్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులతో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి ములాఖత్ అయ్యారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. నియంతలాగా రాష్ట్రాన్ని పరిపాలించేవారికి భవిష్యత్ ఉండదని అన్నారు. జగన్ దగ్గర నుండి క్యాడర్ దాకా ఏ ఒక్కరూ అక్రమ కేసులకు భయపడరని చెప్పారు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలను సైతం అధికారులకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కూటమి నేతల ఆదేశాలు పాటిస్తున్న అధికారులకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని హెచ్చరించారు.

# అమరావతి నుంచే సరికొత్త ఆవిష్కరణలు.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దేశానికి అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ గేమ్ ఛేంజర్ కాబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ క్వాంటం వ్యాలీతో ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అమరావతి నుంచే అందించే అవకాశాలున్నాయన్నారు. రానున్న 40 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ప్రతినిధులతోనూ మాట్లాడానని, త్వరలో ఒప్పందాలు పూర్తి కావాలని కోరారని చెప్పారు. ఈ సంవత్సరం చివరికి తొలి క్వాంటం కంప్యూటర్ రావాలని వారతో చెప్పానని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఏప్రిల్ 14 వరల్డ్ కంప్యూటర్ డే

ఏప్రిల్ 14 వరల్డ్ కంప్యూటర్ డే అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్ఆర్ఎమ్ వర్సిటీలో 2 క్వాంటమ్ కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. క్వాంటం కంప్యూటింగ్‌లో ఆవిష్కరణకర్తలకు నోబెల్ లాంటి బహుమతిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో 35 లక్షల మంది విద్యార్థులకు వైజర్ శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. అత్యుత్తమ ఏఐ యూనివర్సిటీని అమరావతిలో ప్రారంభిస్తామన్నారు. వ్యవసాయం, వైద్యం వంటి రంగాల్లో క్వాంటం సేవలను వినియోగిస్తామన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది విద్యార్థులు ఏఐని అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. క్వాంటం వ్యాలీ నిర్మాణంలో కేంద్ర సహకారం అనిర్వచనీయమని చంద్రబాబు పేర్కొన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ పై నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి జోగి రమేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ పర్యటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ రవి వర్మ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, జగన్ పర్యటన నేపథ్యంలో జన సమీకరణ చేయొద్దని పోలీసులు జగి రమేష్‌కు ముందే నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల సూచనలు ఉల్లంఘిస్తూ భరీ జన సమీకరణతో బైక్ ర్యాలీ తీయడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగింరని అభియోగం మోపుతూ కేసు నమోదు చేశారు.

# అంబటి రాంబాబుపై ఏపీ వ్యాప్తంగా 36 కేసులు



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి అంబటి రాంబాబు పై రాష్ట్రవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అంబటి సీఎం చంద్రబాబును దూషించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయనపై టీడీపీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఆయనను అరెస్ట్ చేయగా రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు ఇప్పటి వరకు 36 కేసులు నమోదవ్వగా మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక అంబటి రాంబాబు అరెస్ట్‌ను వైసీపీ నేతలు, ఆయన కుటుంబ సభ్యులు ఖండిస్తున్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని ఈ దాడికి సూత్రదారి అంటూ ఆరోపిస్తున్నారు. అంబటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అంబటి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఇప్పటికే అంబటి రాంబాబు కోర్టులో క్వాష్ పిటిషన్లు వేస్తుండగా వరుస కేసులు నమోదవ్వడంతో కార్యకర్తలకు ఆందోళన కలిగిస్తోంది.

## స్కూల్ అభివృద్ధి చేయటానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రోజీ కి కృతజ్ఞతలు తెలిపిన టీజీఎస్ పిసీఆర్ మెంబర్ సరిత మరియు తుంగతుర్తి రవి



మేడిపలి, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 10వ డివిజన్ పీర్జాదిగూడ హైస్కూల్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, ఎన్ జీ ఓ, సంకల్ప్ ఫౌండేషన్ చైర్మన్ రోజీ సందర్శించారు. స్కూల్ సందర్శన సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, బాలల హక్కులు, విద్యా ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ లక్ష్యాల సాధన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ధైర్యంగా తమ హక్కులను వినియోగించుకోవాలని, చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.పిల్లల సమస్యలు, విద్యా అవసరాలు, పాఠశాల వాతావరణంపై సంబంధిత అధికారులతో చర్చించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వారితో పాటు కూర్చొని మధ్యాహ్న భోజనం చేసి, స్కూల్ లోని సమస్యల పై ఆరా తీసి, స్కూల్ సిబ్బంది కి సంబంధించి ఫిజికల్ ట్రైనర్ , విద్య వాలంటీర్ లను నియమిస్తామని, మరియు స్కూల్ కి సంబందించిన వంటశాల పునర్ నిర్మాణం, మరియు స్కూల్ స్టేజ్ షెడ్ నిర్మాణం, వాష్ ఏరియా నిర్మాణం ఎన్ జీ ఓ, సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని చైర్మన్ రోజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కవాడి శ్రీవిద్య మోహన్, వంగూరి పరమేష్, మహ్మద్ మజర్, నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మోటే వల్లయ్య మృతిపై దిగ్భ్రాంతి

### దహన సంస్కారాలకు 10,000 ఆర్థిక సాయం అందించిన తోట



ఖమ్మం, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం వెంకటేశ్వరనగర్ ప్రాంత స్థిర నివాసితుడు, మోటె వల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ, శనివారం ఉదయం ఇంటి వద్ద పరమపదించారు. సమాచారం అందిన వెంటనే జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు తోట రామారావు వారి ఇంటికి వెళ్లి, వల్లయ్య కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులకు దహన సంస్కరణ నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి తుది అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మోటే వల్లయ్య అంతిమయాత్రలో, డివిజన్ కురుమ సంఘంనాయకులు మరియు నారి అయిలయ్య, మిర్యాలగూడ సి.పి.ఎం, సి.పి.ఐ, నాయకులు,డివిజన్ బి.ఆర్.ఎస్ యువ నాయకులు తోట రమేష్, కిషన్ నాయక్, కునుపురి మహేష్, మధు, మురళి, వీరేందర్, రవీందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వతంత్ర సమరయోధుడు పల్లపు భూమయ్య కు ఘనంగా సన్మానం



ఖమ్మం, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం కార్పొరేషన్ 48 వ డివిజన్ సారధి నగర్ నివాసం ఉంటున్న, సీనియర్ కాంగ్రెస్ వాది ఖమ్మం జిల్లాలో అన్ని పార్టీల సీనియర్ నాయకులతో కూడా సంబంధాలు కలిగి ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు, పల్లపు భూమయ్య 119 సంవత్సరాలు జన్మదిన జరుపుకుంటున్న పల్లపు భూమయ్య కి, శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన పల్లపు భూమయ్య కి శనివారం ఘనంగా సన్మానించిన 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ రజ్జి 48 వ డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ, అల్లే సాయికిరణ్, కుమారులు పల్లపు శ్రీనివాసరావు, పల్లపు మోహన్ రావు, పల్లపు అశోక్ చక్రవర్తి, నాయకులు సింగం అంజయ్య, కళాందర్, మన్నె ఉపేందర్, పిట్టల అనురాధ, జె.కృష్ణయ్య, ఎమ్.డి మస్తాన్, దాచేపల్లి మల్లయ్య, ఎం.రామకృష్ణ, షేక్ హిమం భాష, ఎస్.కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవోస్ యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ





ఖమ్మం, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ భవనంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవోస్) యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను, టీఎన్జీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, తెలిపారు. మున్సిపల్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఫోరం పని చేస్తుందని, ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఉద్యోగులు విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి, ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుందని, వారు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, మున్సిపల్ ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఫోరం జిల్లా కార్యవర్గం, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, రాంచందర్, నాగరాజు, రవీందర్, శ్రీను, ప్రేమ్ రెడ్డి, అనురాధ, సుజిత, కవిత, రజని, వసంత, ప్రత్యుష, అర్చన మరియు ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షాట్‌పుట్‌లో ఒకే మండలానికి చెందిన ఇద్దరి విజయం



జాఫర్ఘడ్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ షాట్‌పుట్ సీనియర్ విభాగం పోటీల్లో జాఫర్ఘడ్ మండలానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు అద్భుతంగా రాణించారు.జఫర్గడ్ మండలంలోని హిమ్మత్‌నగర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్య వంశీకృష్ణ ప్రథమ స్థానం సాధించారు.అదే మండలంలోని కునూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్పోర్ట్స్ కోచ్‌గా పనిచేస్తున్న చంద సాంబరాజు ద్వితీయ స్థానం పొందారు.వీరిద్దరూ ఈ నెల 10, 11 తేదీలలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సుమన్,పిడి ఆకుల సాయికుమార్,మండలానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాభిమానులు

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9న హైదరాబాద్ లోని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల మహాధర్నా

### -ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపు



వరంగల్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం కోటి లో ఫిబ్రవరి 9న మహాధర్నా నిర్వహించనున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ మహాధర్నాను జయప్రదం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఎన్ హెచ్‌ఎం నాలుగవతరగతి,ఉద్యోగులందరికీ తెలియపరిచారు. నాలుగోతరగతి ఉద్యోగులు అనగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్,మాతా,శిశు సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు,ఎస్.ఎన్.సి.యు.సపోర్టింగ్ స్టాఫ్, ఆయుష్ ఎస్.ఎన్.ఓ.లు , ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్లు అందరూ పాల్గొనాలని తెలియజేశారు.నాలుగవ తరగతి ఉద్యోగులంతా సోమవారంరోజున ఉదయం 10 గంటలకు హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందట మహాధర్నా కు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో పనిచేస్తున్న ఎన్ హెచ్‌ఎం నాలుగోతరగతి ఉద్యోగులందరూ పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా ఎన్ హెచ్ ఎం నాలుగోతరగతి ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## నిరుపేద కుటుంబానికి చివరి సంస్కారాల్లో అండగా నిలిచిన దాత



గీసుకొండ, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గీసుకొండ మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ శ్రీరామోజు సుజాత అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె అంత్యక్రియల ఖర్చుల సహాయార్థం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సహాయాన్ని గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ముల్క సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, స్థానిక పెద్దలు పొగాకు కిష్టయ్య, బండారి వెంకటేశ్వర్లు, ముల్క మార్కండేయ, ప్రసాద్ వాజపేయి, కర్ణకంటి గణేష్, కోటిలింగాచారి, తాటికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



రామంతాపూర్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఓల్డ్ రామంతాపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా షాగా శ్రీధర్ , సభ్యులుగా చిట్టికల కృష్ణా, ముదిగొండ అరుణ్ సాయి,శేఖర్ పంతులు,సీమకండ్ల జంగయ్య, శిరీష్ గౌడ్,కాసరేల్ల శేఖర్ రెడ్డి, మెంగ శోభ,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ సురేందర్,ఎండోమెంట్ అధికారి ప్రణీత్ సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి,మహ్మద్ తౌఫిక్, రఫిక్,మేడిపల్లి విశాల్ రెడ్డి,నామ్ రాజి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,కంది శ్రావణ్ రెడ్డి,బొడ్డు పల్లి రవి,జలీల్ పాషా,శామ్యూల్,ముత్యాల జంగయ్య,ముత్యాల బాబు,పెద్దిరాజు సందీప్ కుమార్, పంతులూరి భాస్కర్,సతీష్ గౌడ్,శిరీష్ గౌడ్,విజయ్, కె. స్వామి, కాశీం గౌడ్,నాగమల్లయ్య,కాశమల్ల శంకర్, శంకర్ గౌడ్, బెస్త భాస్కర్, చింటూ, సచిన్, సలీం, రామ్ రాజు,నయీం, మెంగా రవి, సంతోష్, పెంటయ్య, యాదగిరి రెడ్డి, జంగా రెడ్డి, సంధ్య రాణి, అంబిక, గాయత్రి. తదితరులు పాల్గొన్నారు

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు ఆహార సరుకులు అందజేత



వనపర్తి, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ద్వారా మూడు నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలకు గర్భిణీ బాలింతలకు,బియ్యం, కందిపప్పు,నూనె, పాలు,గుడ్లు,మరియు ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం,16 గుడ్లు 25 రోజులకు గానూ సరుకులను టెక్ హోమ్ రేషన్ ను అమ్మపల్లి గ్రామ సర్పంచ్ మాధవి వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో ఆన్లైన్ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరిగింది.చిన్నారులకు బరువులు,ఎత్తులు తూచి ఆన్లైన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవి,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి,లబ్ధిదారులు అంగన్వాడీ టీచర్లు శారద సువర్ణ మంజుల చెన్నమ్మ బాలమణి , గ్రామస్తులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తి, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీజీఎస్ఆర్ టి సి ఎస్ టి ఉద్యోగుల సంక్షేమ సంఘం వార్షిక క్యాలెండర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి దార సుందర్ ఆధ్వర్యంలో వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆవిష్కరించారు.అదే విధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో డిపో అధ్యక్షులు డివి స్వామి,అధ్యక్ష కార్యదర్శులు జాన్ రాజ్,వెంకటయ్య, ప్రచార కార్యదర్శి రమేష్,నాయకులు విశ్వనాథం,హనుమత్ నాయక్,గౌడనాయక్ , చంద్రమ్మ, రేణుకా,విమల తదితరులు పాల్గొన్నారు.

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..?

# అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!



హెల్త్ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


అవకాడో, బెర్రీ పండ్లు..

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# గ్యాస్, అజీర్తి, మలబద్ధకం.. అన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే.. ఇలా చేయండి..!



హెల్త్ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మారిన జీవన విధానం కారణంగా మనలో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం, ఉబ్బరం, ఆకలి లేకపోవడం వంటి వివిధ జీర్ణ సమస్యలతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. క్రమరహిత భోజనం, ఫైబర్ లేని ఆహారం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి వివిధ కారణాల వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యల బారి నుండి బయటపడడానికి చాలా మంది మందులను కూడా వాడుతున్నారు. పెద్ద వారితో పాటు పిల్లలు, యువత కూడా మందులను వాడే పరిస్థితి నెలకొంది. అయితే ఈ జీర్ణ సమస్యలను తగ్గించుకోవడానికి మందులు వాడాల్సిన పని లేదని మన జీవనశైలిలో మార్పులు చేసుకుంటే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల మందులు వాడాల్సిన అవసరం లేకుండానే జీర్ణ సమస్యలు తగ్గుతాయని అలాగే భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటాయని వారు చెబుతున్నారు. జీర్ణసమస్యల నుండి బయటపడడానికి మన జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

డిజిటల్ తెరల వాడకం..

గ్యాస్, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే రోజూ నిర్ణీత సమయానికి భోజనం చేయాలి. ఎప్పుడు పడితే అప్పుడు భోజనం చేయడం వల్ల గ్యాస్ సమస్య పెరుగుతుంది. మనం రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల శరీర అంతర్గత గడియారం జీర్ణ ఎంజైమ్ లను సరైన సమయానికి విడుదల చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే తినేటప్పుడు టీవీ, సెల్ఫోన్ వంటి వాటిని చూడకూడదు. డిజిటల్ స్క్రీన్ లను చూడడం వల్ల మెదడు దృష్టి సరిగ్గా ఉండదు. దీంతో పేగులకు సంకేతాలు సరిగ్గా వెళ్లక ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక తినేటప్పుడు మన దృష్టి అంతా మన భోజనంపై ఉండేలా చూసుకోవాలి. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే రాత్రి పూట త్వరగా నిద్రించడం కూడా అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఆలస్యంగా నిద్రించడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణమవ్వదు. దీంతో యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యల బారిన పడాల్సి వస్తుంది.

ఫైబర్ ఉండే ఆహారాలను..

మనం ఆహారం తీసుకోవడానికి, నిద్రించడానికి మధ్యలో 2 నుండి 3 గంటల సమయం ఉండడం వల్ల తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది, శరీరం పోషకాలను సరిగ్గా గ్రహించుకుంటుంది. అలాగే మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, తృణ ధాన్యాలు, చిక్కుళ్లు వంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలి. ఫైబర్ కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల పేగులల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆహారంలో ఫైబర్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మొత్తానికి మేలు కలుగుతుంది. అదే విధంగా రోజూ ఉదయం మల విసర్జన తప్పకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఉదయంపూట మలవిసర్జన చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలి. మలవిసర్జన చేయడం వల్ల ఉబ్బరం, గ్యాస్ వంటి వాటితో పాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.

వ్యాయామం కూడా..

జీర్ణ సమస్యలతో బాధపడే వారు ప్రతిరోజూ వ్యాయామం చేయడం అవసరం. వ్యాయామం చేయడం వల్ల జీర్ణవ్యవస్థతో పాటు మొత్తం శరీరానికి మేలు కలుగుతుంది. వ్యాయామం చేయడం వల్ల పేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అజీర్తి, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ విధంగా మన జీవనశైలిలో, మన ఆహారపు అలవాట్లల్లో మార్పులు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని మందులు వాడే అవసరం కూడా ఉండదని వైద్యులు పేర్కొంటున్నారు.

# అండర్-19 ప్రపంచకప్ విజేతలకు భారీ నజరానా ప్రకటించిన బీసీసీఐ





స్పోర్ట్స్ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత అండర్-19 క్రికెట్ జట్టు ఆరోసారి ప్రపంచకప్ విజయం సాధించిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంబరాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఛాంపియన్ జట్టుకు రూ.7.5 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది.

ఫిబ్రవరి 6న జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఫైనల్లో ఇంగ్లండ్‌పై భారత్ 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ అజేయంగా టోర్నమెంట్ ముగించి టైటిల్ కైవసం చేసుకుంది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా జట్టు ప్రదర్శనను ప్రశంసించారు. ఒత్తిడిలోనూ యువ ఆటగాళ్లు అద్భుతంగా ఆడారని ఆయన అన్నారు.

“2026 అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మా జట్టుపై దేశమంతా గర్విస్తోంది. ఫైనల్లో ఇంగ్లండ్‌ను ఓడించిన తీరు, టోర్నమెంట్ మొత్తం అజేయంగా కొనసాగిన తీరు ఎంతో ప్రశంసనీయం. అందుకే జట్టుకు రూ.7.5 కోట్ల నగదు బహుమతి ఇస్తున్నాం,” అని సైకియా తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో యువ భారత జట్టు అద్భుతమైన బ్యాటింగ్ తో విజయం వైపు అడుగులు వేసింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే నాయకత్వంలో భారత్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు చేసింది. దీంతో ఇంగ్లండ్ ముందు భారీ లక్ష్యం నిలిచింది.

ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో మెరిశాడు. అతను 175 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం 55 బంతుల్లోనే శతకం పూర్తి చేసి అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. అంతకుముందు 32 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. తర్వాత మరో 23 బంతుల్లో రెండో అర్ధశతకం పూర్తి చేసి ఇంగ్లండ్ బౌలర్లను నిరాశపరిచాడు. 412 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు ఆరంభం నుంచే ఒత్తిడిలో పడింది. కేలెబ్ ఫాల్కనర్ శతకం సాధించి పోరాడినా, మిగతా బ్యాట్స్‌మెన్ సహకారం అందలేదు. భారత బౌలర్లు తరచూ వికెట్లు పడగొడుతూ ఇంగ్లండ్‌ను కట్టడి చేశారు. చివరకు ఇంగ్లండ్ జట్టు 311 పరుగులకు ఆలౌటై, భారత్ 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

# ఇటలీలో వింటర్ ఒలింపిక్స్ అట్టహాసంగా ప్రారంభం



స్పోర్ట్స్ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రపంచ క్రీడా ప్రియులకు అదిరిపోయే శుభవార్త. ఇటలీలో ‘వింటర్ ఒలింపిక్స్ 2026’ ప్రారంభ వేడుకలు చాలా గ్రాండ్ గా జరిగాయి. మిలాన్‌లోని శాన్ సిరో స్టేడియంలో జరిగిన ప్రారంభ వేడుకల్లో మరియా కారీ, ఆండ్రియా బోసెల్లి వంటి అంతర్జాతీయ తారల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న దేశాల నుంచి ఆటగాళ్లందరూ ఎంట్రీ ఇచ్చారు. మొత్తం 16 క్రీడలలో ఈ పోటీలు జరగబోతున్నట్లు తెలుస్తోంది.

మంచు గడ్డలపై ఈ కార్యక్రమం నిర్వహించడంతో వీటిని వింటర్ ఒలింపిక్స్ అంటారన్న సంగతి తెలిసిందే. సాధారణంగా ఒలింపిక్స్ లాగానే ఈ వింటర్ ఒలింపిక్స్ కూడా నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఈ నెల 22వ తేదీ వరకు ఈ వింటర్ ఒలింపిక్స్ కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ క్రీడాలలో ఆల్‌పైన్ స్కీయింగ్, క్రాస్ కంట్రీ స్కీయింగ్ విభాగాలలో ఇండియా కూడా పోటీ పడబోతోంది. కాగా, చరిత్రలో తొలిసారిగా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకకాలంలో అథ్లెట్ల కవాతు నిర్వహించారు. ఫిబ్రవరి 22 వరకు జరిగే ఈ క్రీడల్లో 90 దేశాల నుంచి 2,800 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు.

# టీ20 వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టుకు మరో షాక్.. తొలి మ్యాచ్‌కు బుమ్రా దూరం?




స్పోర్ట్స్ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 ప్రపంచకప్ ప్రారంభం కాకముందు భారత జట్టుకు ఊహించని పరిణామం ఎదురైంది. సొంత గడ్డపై ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్ కప్ ఆడుతున్న టీమ్ ఇండియాను గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటి గాయం కారణంగా యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా జట్టుకు దూరమవ్వగా.. మరికొద్ది గంటల్లో మొదటి మ్యాచ్ ప్రారంభమవ్వనున్న తరుణంలో ఊహించని షాక్ ఎదురైంది. భారత జట్టులో కీలక మైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా శనివారం అమెరికాతో జరగనున్న తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటంపై సందిగ్ధత నెలకొంది. గత కొద్దిరోజులుగా బుమ్రా స్వల్ప అనారోగ్యం తో బాధపడుతున్నట్లు సమాచారం. దీనివల్ల ఆయన మ్యాచ్‌కు ముందు జరిగిన కీలక ప్రాక్టీస్ సెషన్‌కు కూడా గైర్హాజరు కావడంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది.

ముఖ్యంగా శుక్రవారం సాయంత్రం జరిగిన టీమ్ ట్రైనింగ్ సెషన్‌లో బుమ్రా పాల్గొనలేదు. జ్వరం, నీరసం కారణంగా ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. టోర్నీలో అత్యంత కీలకమైన బౌలర్ కావడంతో, రిస్క్ తీసుకోకూడదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఒకవేళ బుమ్రా పూర్తిస్థాయిలో కోలుకోకపోతే, అమెరికాతో జరిగే ఆరంభ మ్యాచ్‌లో ఆయన స్థానంలో మరో పేసర్‌ను బరిలోకి దించే అవకాశం ఉంది.

ఇదిలా ఉంటే ప్రస్తుతానికి బుమ్రా ఫిట్‌నెస్‌పై టీమ్ మేనేజ్‌మెంట్ నుండి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలో బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ విభాగాన్ని బలహీనపరిచే అవకాశం ఉంది. అయినప్పటికీ, తదుపరి మ్యాచ్‌ల నాటికి ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి జట్టులోకి చేరుతారని జట్టు సభ్యులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం బుమ్రా వైద్యుల పర్యవేక్షణలో ఉండగా, మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆయన శారీరక స్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఒక వేళ బుమ్రా ఆడటం కుదరకపోతే మహ్మద్ సిరాజ్ కు తుది జట్టులో స్థానం దక్కే అవకాశం ఉంది.

భారత జట్టు: ఇషాన్ కిషన్ (డబ్ల్యూకే), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబే, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్.

# అర్ధ శతకంతో మెరిసిన హెట్‌మైర్.. స్కాట్లాండ్ బోణీ కొట్టేనా..?




స్పోర్ట్స్ న్యూస్, 07 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 ప్రపంచకప్ తొలి లీగ్ మ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మైర్(64) చెలరేగాడు. ఈడెన్ గార్డెన్స్‌లో స్కాట్లాండ్ బౌలర్లను ఉతికేస్తూ మెరుపు అర్ధ శతకంతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఓపెనర్ బ్రాండన్ కింగ్(35) శుభారంభమివ్వగా.. హిట్‌మైర్ భారీ సిక్సర్లతో అలరించాడు. రొవ్‌మన్ పావెల్(24) జతగా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు ప్రపంచకప్‌లో విండీస్ తరఫున వేగవంతమైన హాఫ్ సెంచరీ బాదాడు. ఆఖర్లో షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(26) దంచేయగా నిర్ణీత ఓవర్లలో విండీస్ 182 పరుగులు చేసింది. ప్రపంచకప్ ఆరంభ పోరులో వెస్టిండీస్ భారీ స్కోర్ బాదింది. ఈడెన్ గార్డెన్స్‌లో ఓపెనర్లు బ్రాండన్ కింగ్(35), షాయ్ హోప్(19)లు శుభారంభమివ్వగా షిమ్రాన్ హిట్‌మైర్(64) విధ్వంసక అర్ధశతకంతో స్కాట్లాండ్ బౌలర్లను బెంబేలెత్తించాడు. లీస్క్ ఓవర్లో హోప్ బౌల్డయ్యాక క్రీజులోకి వచ్చిన హిట్‌మైర్ తొలి బంతినే గాల్లోకి లేపి ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్నాడు. ఐపీఎల్ అనుభవంతో రెచ్చిపోయిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 22 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు.

మరో ఎండ్‌లో రొవ్‌మన్ పావెల్(24)సైతం ధనాధన్ ఆడాడు. మూడో వికెట్‌కు 80 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని విడదీశాడు. కాసేపటికే బ్రాడ్ కర్రీ బౌలింగ్‌లో హిట్‌మైర్ ఔట్ కాగా.. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ మెరుపు ఇన్నింగ్స్‌తో స్కాట్లాండ్ బౌలర్లను హడలెత్తించాడు. ఆఖరి ఓవర్లో రొమారియో షెపర్డ్(6 నాటౌట్) సిక్సర్ బాదగా విండీస్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేయగలిగింది.

KR TV క్రాంతి
ఆదివారం 08 ఫిబ్రవరి 2026
# సినిమా న్యూస్
epaper.krtvnews.com




## "అవకాశాలు రావాలంటే పక్కలోకి వెళ్లాల్సిందే"

సినిమా ఇండస్ట్రీలోని చీకటి నిజాలు సినిమాల్లో రాణించాలని, పెద్ద నటి కావాలని కలలు కంటూ వచ్చే అమ్మాయిలకు క్యాస్టింగ్ కౌచ్ అనేది ఒక పెద్ద శాపంగా మారింది. ఇప్పటికే చాలా మంది నటీమణులు తమకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టగా, తాజాగా మలయాళ నటి కని కుశృతి చెప్పిన విషయాలు అందరినీ షాక్‌కు గురిచేస్తున్నాయి. హీరోయిన్లను అవకాశాల పేరుతో ఎలా ట్రాప్ చేస్తారో, వారు ఎంత నీచానికి దిగజారుతారో ఆమె బయటపెట్టింది. కని కుశృతి అంటే మలయాళంలో మంచి గుర్తింపు ఉన్న నటి. 'బిర్యానీ' వంటి చిత్రాలతో అంతర్జాతీయ అవార్డులు కూడా అందుకుంది. మన తెలుగులో మహేష్ బాబు నటించిన 'స్పైడర్' సినిమాలో కూడా ఆమె ఒక కీలక పాత్రలో కనిపించి మెప్పించింది.

ఇంత ప్రతిభ ఉన్నప్పటికీ, ఆమెకు ఇండస్ట్రీలో లైంగిక వేధింపులు తప్పలేదు. అది తనకు చాలా బాధ కలిగించిందని చెప్తూ.. "నేను మంచి నటిని కావాలని ఇండస్ట్రీకి వచ్చాను. కానీ ఇక్కడ ప్రతిభ కంటే కమిట్‌మెంట్ ఇస్తేనే అవకాశాలు వస్తాయని అర్థమైంది. నాతో నేరుగా మాట్లాడటానికి భయపడే కొందరు మేకర్స్, ఏకంగా మా అమ్మ దగ్గరికి వెళ్లి అడిగేవారు. నీ కూతురు మాకు కమిట్‌మెంట్ ఇస్తేనే తనకి సినిమాలో ఛాన్స్ ఇస్తామని మొహం మీదే చెప్పేవారు" అని ఆవేదన వ్యక్తం చేసింది. మనస్థాపంతో సినిమాలకు బ్రేక్ ఇలాంటి వేధింపులు భరించలేక కని కుశృతి చాలా సార్లు సినిమాలకు దూరంగా ఉంది. నటిగా తనను తాను నిరూపించుకునే అవకాశం ఇవ్వకుండా, కేవలం శారీరక సుఖం కోసమే తనను చూస్తున్నారని ఆమె మనస్తాపం చెందింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోకపోవడంతో, ఇష్టం లేకపోయినా మళ్ళీ నటన వైపు రావాల్సి వచ్చిందని ఆమె కన్నీళు పెట్టుకుంది. కని చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

## పక్కకి తప్పుకోండమ్మా

### సంక్రాంతి బరిలో పవన్ కళ్యాణ్ సినిమా..!




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాల్లో బిజీగా ఉంటూనే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన సినీ అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల కాబోతుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రమోషన్లతో పాటు తన కొత్త ప్రాజెక్టుపై కూడా పవన్ దృష్టి పెట్టడంతో మెగా అభిమానుల్లో కొత్త జోష్ నింపుతోంది. తాజా సమాచారం ప్రకారం, మార్చి నెలలోనే పవన్ కళ్యాణ్ మరో భారీ ప్రాజెక్టును ప్రారంభించనున్నారట. ప్రముఖ దర్శకుడు సురేందర్ రెడ్డితో పవన్ మొదటిసారి చేతులు కలుపుతున్న సంగతి తెలిసిందే.


ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాను మార్చి 19న ఉగాది సందర్భంగా గ్రాండ్‌గా ప్రారంభించబోతున్నారని టాక్. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ మొదటి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు టాక్. ఈ సినిమా షెడ్యూల్స్ విషయంలో చిత్ర బృందం పక్కా ప్లానింగ్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. పవన్ రాజకీయాలకు ఆటంకం కలగకుండా, వేగంగా షూటింగ్ పూర్తి చేసి వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా (2027)జనవరి 12న థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్టైలిష్ మేకింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సురేందర్ రెడ్డి, పవన్‌ను సరికొత్త గ్యాంగ్‌స్టర్ లుక్‌లో ఎలా చూపిస్తారనేది ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## వేటకు సిద్ధమైన 'జననాయగన్'

### విడుదలపై వీడిన సస్పెన్స్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ కెరీర్‌లో 69వ చిత్రంగా, ఆయన చివరి సినిమాగా వస్తున్న 'జననాయగన్' కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లోకి వెళ్తున్న విజయ్ నుంచి వస్తున్న ఫుల్ లెంగ్త్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సి ఉంది. కానీ, సెన్సార్ బోర్డు అభ్యంతరాలు, కోర్టు కేసుల కారణంగా విడుదల వాయిదా పడింది. దాదాపు నెల రోజుల ఉత్కంఠ తర్వాత, మద్రాస్ హైకోర్టు క్లియరెన్స్‌తో వివాదాలన్నీ క్లియర్ కావడంతో.. ఈ చిత్రం ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది.

తాజా సమాచారం ప్రకారం, 'జననాయగన్' చిత్రాన్ని ఫిబ్రవరి 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యు/ఎ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే నటిస్తుండగా.. బాబీ డియోల్, మమిత బైజు, ప్రియమణి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. విజయ్ వెండితెరపై కనిపించే చివరి సినిమా కావడంతో, ఫిబ్రవరి 20న బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. బాక్సాఫీసు వద్ద విజయ్ వేటకు సిద్ధమయ్యాడని కామెంట్లు పెడుతున్నారు.




## రష్మిక బ్యాక్ టు బ్యాక్ మూవీస్

పాన్ ఇండియా స్టార్ రష్మిక మందన్న కెరీర్ ఇప్పుడు పీక్ స్టేజ్‌లో దూసుకుపోతోంది. వరుసగా భారీ ప్రాజెక్ట్‌లకు సైన్ చేస్తూ.. భారతీయ సినీ ఇండస్ట్రీలో తన క్రేజ్‌ను మరింత పెంచుకుంటున్నారు. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆమె నెక్స్ట్ లైనప్‌పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

రష్మిక ఇటీవలే షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన 'కాక్‌టెయిల్ 2' మూవీ షూటింగ్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. ఈ సినిమా పూర్తయిన వెంటనే.. షాహిద్ కపూర్‌తో మరో రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు ఆమె సైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'బదాయి హో', 'మైదాన్' వంటి విజయవంతమైన సినిమాలకు దర్శకత్వం వహించిన అమిత్ రవీంద్రనాథ్ శర్మ దర్శకత్వం వహించనున్నారు. క్లాసిక్ లవ్ స్టోరీగా తెరకెక్కనున్న ఈ సినిమాపై ఇప్పటికే బాలీవుడ్ వర్గాల్లో మంచి బజ్ ఏర్పడింది.

బాలీవుడ్‌తో పాటు సౌత్‌లో కూడా రష్మిక బిజీ షెడ్యూల్ కొనసాగుతోంది. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా సినిమా(AA22xA6)లో రష్మిక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు. అంతేకాదు విజయ్ దేవరకొండ 'రణబాలి', లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా' వంటి చిత్రాల్లో కూడా రష్మిక నటిస్తున్నారు. ఈ సినిమాలు కూడా పాన్ ఇండియా లెవల్‌లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి రష్మిక కెరీర్ ఇప్పుడు ఫుల్ స్పీడ్‌లో సాగుతోంది. రాబోయే రోజుల్లో ఇంకెన్ని సర్ప్రైజ్ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల ముందుకు వస్తుందో చూడాలి.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com